విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 10, జనవరి 2025

నేడు అనంత జిల్లాకు సీపీఐ రామకృష్ణ రాక

విశాలాంధ్ర-అనంతపురం: నేడు అనంత జిల్లాకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ వస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి గాను ఐదు లక్షలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సీపీఐ పార్టీ నాయకులకు, ప్రజలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు.

విశ్రాంతి ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : విశ్రాంత ఉద్యోగుల కార్యవర్గ ఎన్నిక కళ్యాణ దుర్గం పట్టణంలో గురువారం ఏకగ్రీవంగా జరిగింది. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో సంఘ అధ్యక్షులు శివప్రసాద్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశమునకు జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పెద్దన్న గౌడ్ ఎన్నికల అధికారిగా ప్రభాకర్ పాల్గొని నూతన కార్యవర్గము ఎంపిక చేశారు. అధ్యక్షులుగా మల్లికార్జున, ప్రధాన కార్యదర్శిగా తిప్పే స్వామిదు, గౌరవాధ్యక్షులుగా కృష్ణయ్య చౌదరి, కోశాధికారిగా అంపన్న , అసోసియేటెడ్ ప్రెసిడెంట్గా కే పి.రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-పామిడి: మండలకేంద్రమైన పామిడి పట్టణంలోని 18వ, వార్డులోని నెహ్రూ నగర్లో కొన్ని ఏళ్లుగా త్రాగునీటి సమస్య తీవ్ర ఎద్దడిగా ఉండేదని ఈవిషయాన్ని ఇఓ.గోపాల్‌తో సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన జెసిబి యంత్రాంగాన్ని తెప్పించి పైపులైన్లు ఏర్పాటు చేసి తక్షణమే కనెక్షన్ ఇవ్వడంతో కొన్ని ఏళ్లుగా వున్న త్రాగునీటి సమస్యను పరిష్కరించారని ఇఓ గోపాల్‌కు బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పూజారి లక్ష్మి దేవి, బిజెపి యువ మోర్చా రాజశేఖరగౌడు, కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం మండలంలోని గ్రామాలలోని సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు జూదలో ఆడితే కఠిన చర్య తప్పవని ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రూరల్ సీఐ వెంకటరమణ ఆదేశాల మేరకు గ్రామాలలో ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలని ఎస్సై తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తెలపాలని ఆయన తెలిపారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలకు తరలిరండి

విశాలాంధ్ర-రాప్తాడు: సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా చేపట్టనున్న ముగ్గుల పోటీలకు మహిళలు, యువతులు తరలిరావాలని టీడీపీ యువ నాయకుడు ప్రసన్నాయపల్లికి చెందిన పంజగల శీన గురువారం తెలిపారు. ఈనెల 13వ తేదీన ప్రసన్నాయపల్లి, 14న చిన్మయ నగర్, 15న అయ్యవారిపల్లి గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు, ముగ్గుల పోటీలు నిర్వహిస్తామన్నారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు వరుసగా మొదటి,రెండు,మూడు,నాలుగు,ఐదు బహుమతుల్లో భాగంగా వరుసగా ఎల్ఈడీ టీవీ,వాషింగ్ మెషిన్,మిక్సీ,గ్యాస్ స్టవ్‌లు అందజేస్తామన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించే పోటీలకు మహిళలు, యువతులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రూమన్ టెక్నాలజీతో జేఎన్టీయూ ఒప్పందం

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంతో రూమన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో గురువారం అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు ఇన్చార్జి ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో నైపుణ్యాలు, ఉపాధి కల్పన, సాంకేతిక అభ్యున్నతను అందిపుచ్చుకునేలా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి ఆచార దేవన్న, ఆచార్య సత్యనారాయణ, కంపెనీ డైరెక్టర్ శ్రీ రక్షిత్ శెట్టి, ప్రతినిధులు, ఆచార్య పి.ఆర్. భానుమూర్తి , ఆచార్య పి.సుజాత, సి.శోభా బిందు, జి.ప్రశాంతి, బి.ఈశ్వర్ రెడ్డి , కిరణ్మయి, సురేష్ బాబు, వైశాలి ఘోర్పడే, శివ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ పి. చెన్నారెడ్డి, బి. చంద్ర మోహన్ రెడ్డి, డా టి. నారాయణ రెడ్డి, డా బి.ఓం ప్రకాష్, డా అరుణ మస్తాని, డా దిలీప్ కుమార్, డా శారద పాల్గొన్నారు.

మహిళపై దాడి కేసు నమోదు

విశాలాంధ్ర-తాడిపత్రి: మహిళపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8.30 గంటల సమయంలో గన్నేవారిపల్లి కాలినీకి చెందిన రేణుక (40) అను ఆమె గన్నేవారిపల్లి కాలనీ నుంచి ఆటోలో ఇగుడూరుకి కూలిపని నిమిత్తము వెళుతుండగా, చుక్కలూరు వద్ద తనకి తెలిసిన ముగ్గురు వ్యక్తులు ఒక స్కార్పియో వాహనంలో వచ్చి ఆమెని బలవంతంగా ఎక్కించుకొని మధ్యలో ఆమెని కొట్టి ఆమె వద్దవున్న చైను, ఒక మాటి, ఒక కమ్మ లాక్కొని ఇగుడూరు వద్ద ఆమెని వదిలివేశారు. దీనికి కారణం వారి మధ్య వున్న ఆర్థిక లావాదేవీలు, పాత మనస్పర్ధలని విచారణలో తేలింది. దీనిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నామని చెప్పారు.

నడిరోడ్డుపై విద్యుత్ స్తంభం

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ గ్రామం లోన మూడు ప్రధాన దారుల గుం డా ఉన్న మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం. గ్రామీణ బ్యాంకు ఎదురుగా ఉన్నది ఈ స్తంభం సంవత్సరాలుగా అలాగే ఉండి పోయింది. ఈ స్తంభాన్ని తీసివేసి కొత్త స్తంభానికి విద్యుత్ తీగలను మార్చాలని ఈ స్తంభం పక్కనే కొద్ది దూరంలోనే కొత్త స్తంభాన్ని కూడా ఏర్పాటు చేశారు విద్యుత్ శాఖ వారు. కానీ మర్చిపోయారు. రోజులు గడుస్తున్న సంవత్సరాలు గడుస్తున్న అది అలాగే ఉండిపోయింది. మూడు ప్రధాన రహదారుల గుండా ఉన్న ఈ విద్యుత్ స్తంభం బస్టాండ్ నందు మరియు దిగువగేరు నందు హరిజనవాడ నందు ఈ మూడు దారుల కూడలి వద్ద రానుపోను ప్రజలకు వాహనదారులకు ఇబ్బందికరంగా మారినది. ఉదయం పూట 9గంటల సమయంలో సాయంత్రం నాలుగు గంట సమయంలో ఈ ప్రదేశం నందు రద్దిగా ఉంటుంది. స్కూలు పిల్లలు వెళ్ళుటకురావుటకు వాహనాలకు దారికి అడ్డంగా ప్రమాదకరంగా మారింది ఈ విద్యుత్ స్తంభం. అలాగే గవర్నమెంట్ హాస్పి టల్ దగ్గర కరెంటు విద్యుత్ కూడా క్రిందికి వేలాడుతున్నవి గాలికా లంలోను వాన కాలంలోనూ పెద్ద వాహ నాలు తిరిగిన ఈ తీగలు ఇంకా కొద్దిగా దిగిన చాలా ఇబ్బందిక రంగా ఉంటుంది ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. అలాగే మా మాటలు పట్టించుకోవడంలేదని ప్రజలు చెబుతున్నారు.

విద్యుత్ శాఖ ఏఈ వివరణ

రోడ్డు మధ్యన ఉన్న విద్యుత్ స్తంభం గురించి దీనికి వివరణగా కణేకల్ విశాలాంధ్ర మురళి కృష్ణ విలేఖరి విద్యుత్ శాఖ ఏఈ శంకర్ నాయక్‌ను అడగగా తొందరలోనే రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాన్ని మార్చే ప్రక్కన ఉన్న స్థంబానికి విద్యుత్ తీగలు ఏర్పాటు చేస్తామని అలాగే ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఉన్న విద్యుత్ తీగలు కూడా మరొక విద్యుత్ స్తంభంకు ఏర్పాటు చేసి వాటిని కూడా సరిచేస్తామని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ ప్రమా దాలు జరగకుండా లేకుండా చూస్తామని ప్రజలకు అందుబాటులో ఉంటామని విద్యుత్ శాఖ ,ఏఈ, శంకర్ నాయక్ తెలిపారు.

పెళ్లి అయిన 13నెలలకే పరలోకం

హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించారు

విశాలాంధ్ర - పామిడి : గత ఏడాది డిసెంబర్ 7వ, తేదీన పెద్దలు, బంధువుల సమక్షంలో ఘనంగా పెళ్లి జరిగింది. ఈఏడాది జనవరి 7న శవమై ఫ్యాన్ వేలాడిందని అమ్మాయి తల్లిదండ్రులు వాపోయారు. వివరాలు ఇలా వున్నాయి.గత 13నెలల క్రితం పామిడి మండలంలోని పి.కొత్తపల్లికి చెందిన మార్పరెడ్డిగారి శివారెడ్డి కుమారుడు సుదర్శన్ రెడ్డికి పామిడి పట్టణంలోని తలపులు దామోదరరెడ్డి కూతురు ప్రవళ్ళికను ఇచ్చి ఇరువురి పెద్దలు ఆధ్వర్యంలో వేలాదిమంది బంధు మిత్రుల సమక్షంలో ఘనంగా వివాహం జరిగింది. అల్లుడు కర్నాటక రాష్ట్రంలోని బళ్ళారి జిల్లాలో ఉద్యోగం చేస్తున్నాడని బంగారు డబ్బులు కానుకగా ఇచ్చి మోసపోయి పెళ్లికి ఒప్పు వున్నామని ఆర్తనాదాలతో తల్లిదండ్రులు వాపోయారు. వచ్చిన బంధుమిత్రులు మృతదేహంపై పడి ఆర్తనాదాలతో వినిపిస్తుంటే చూపరులను కలిషితంచెందారు. గురువారం సాయంకాలం దహన సంస్కారాలు నిర్వహించినట్లు,ఐదు మందిపై పోలీసులు కేసు నమోదు చేసారన్నారు.దర్యాప్తులో తేలాల్సి వుంది.

ఇంటి పట్టాలపై దరఖాస్తు సేకరణ

విశాలాంధ్ర-అనంతపురం: చాకలి ఐలమ్మ కాలనీలో ఇంటి పట్టాలపై దరఖాస్తు సేకరణ కార్యక్రమాన్ని గురువారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ కాలనీలో గుడిసెలకు పట్టాలిచ్చి అక్కడే పక్కా ఇండ్లు నిర్మించాలని జగనన్న ఇచ్చిన స్థలాల్లో గ్రామాలలో మూడు సెంట్లు ఇవ్వాలని పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇస్తూ ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ,కాలనీ కార్యదర్శి నాగరాజు,చేతి వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు పెయింటర్ భూషణ, కాలనీ సహాయ కార్యదర్శి సంజీవులు,కాలనీ నాయకులు ఓబులేసు,వీరనారాయణప్ప, సుబ్బరాయుదులు పాల్గొన్నారు.

ఈఓఆర్‌డిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-శింగనమల : పుట్లూరు మండల ఈ ఓ ఆర్ డి.,జిలాన్ భాష విలేకరులను నోటికొచ్చినట్లు దుర్భాషలాడడం దారుణమని సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి డి పెద్దయ్య మీడియా సమావేశంలో మాట్లాడారు. మీడియా సోదరులు అనునిత్యం ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉండి అధికార పార్టీ అయినా, ప్రతిపక్షమైన, రాజకీయ నాయకులు అక్రమాలకు పాల్పడిన, ప్రభుత్వ అధికారులు ప్రజలకు సరైన సేవలు అందించకపోయినా ప్రజల పక్షాన ఉండి అనునిత్యం ప్రజల తరఫున పోరాడే పత్రిక విలేకరులను దుర్భాషలాడడం ఎంతవరకు సమంజసమని, పత్రికా విలేకరులకు ఈఓఆర్‌డి జిలాన్ భాషపై కఠిన చర్యలు తీసుకొని తక్షణమే సస్పెండ్ చేయాలని, డిమాండ్ చేశారు. అరకటవేముల గ్రామ రెవెన్యూ పొలంలోని సర్వే నెంబర్ 151/బి జాయింట్ గా ఉన్నందున భూమి సర్వే కొలతల కోసం జిలాన్ భాష కి బంధువైన వ్యక్తికి శేఖన్ ఇస్మాయిల్ సర్వే ఉంది రండి అని నోటీసులు పంపిస్తే స్పందించకుండా జిలాన్ భాష బంధువు మాకు ఈ ఓ ఆర్ డి ఉన్నారు ఆయన చూసుకుంటారులే అని సర్వేయర్ ని వారి విధులకు ఆటంకం కలిగిస్తున్నారని, ఒక ప్రభుత్వ పంచాయితీ అధికారి రెవిన్యూ డిపార్ట్మెంట్ ప్రభుత్వ సర్వేయర్ కి విధులకు ఆటంకం కలిగించడం ఎంతవరకు సమంజసమని. ఇదే కాకుండా జిలాన్ భాష ఆఫీసుకు వచ్చిన ప్రజలతో కూడా దురుసుగా వ్యవహరిస్తున్నారని, ఈ ఓ ఆర్ డి దురుసు తగ్గించుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. పిఓఆర్డి దురుసు ప్రవర్తన మానుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలోఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు, రాజు, చేతి వృత్తిదారుల మండల అధ్యక్షుడు, ఓబులపతి, తక్కల్లపల్లి శాఖ కార్యదర్శి బాలు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రోడ్డు భద్రత ర్యాలీ నిర్వహించారు. అనంతరం జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా ఆర్డీటి ట్రస్ట్ చేర్మెన్ తిప్పేస్వామి,రిజినల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి, ఆర్‌టిఏ అధికారులు రమేష్, లహరి, కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, ఏఎస్సై రామాంజనేయులు, పాల్గొని మాటాడుతు ప్రతి వ్యక్తి విధిగా రోడ్డు నిబంధనలు పాటించాలని, ఆపదలో ఉన్న వారికి సహాయం అందించి ప్రాణాలు కాపాడాలి అని అన్నారు, విధిగా హెల్మెట్ వాడాలని, సీట్ బెల్ట్ ధరించి, వాహనాలు నడపాలి అన్నారు అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేపించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జగన్నాథ్, జయలక్ష్మి, చిక్క బొమ్మన్న, వెంకటేష్ బాబు బాపూజీ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కుల జాబితాను పరిశీలించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: ఎస్సీకుల జాబితాను పరిశీలించాలని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు పి.రాజా రత్నం మాదిగ సచివాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కులగణ జాబితాలో క్రిస్టియన్ మాదిగ, మాదిగలను మాలలుగా చూపించి ఉన్నారు. కనుక కులగణ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి జాబితాలో హిందూ మాదిగ సవరణ చేసి, ప్రభుత్వానికి పంపాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అంతేకాకుండా సచివాలయ అధికారులు తమ కార్యాలయం పరిధిలో ఉన్న మాదిగ కులస్తుల ఇల్లు దగ్గరికి వెళ్లి ఎస్సీ కులగణ జాబితాలో ఉన్న వివరాలు మాదిగలకు వివరంగా తెలిపి జాబితాలో ఉన్న తప్పులను సరి చేయాలని, సరి చేయుటకు ఈనెల 12తారీఖున పూర్తవుతుంది. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ పోరాటానికి సహకరిస్తారని కోరుచున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ కార్యదర్శి టి. శివుడు మాదిగ, వికలాంగుల అధ్యక్షులు సి.బాబయ్య మాదిగ పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పామిడి: పామిడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేజోష్ణ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని గ్రామ పంచాయితీల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. అధికారులు తమ అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో హాజరుకావాలన్నారు.

బొలెరో వాహనం బోల్తా.. తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఒకరికొకరు పోటాపోటిగా బొలెరోల వాహనలతో వెగంగా వచ్చి ఓవాహనం అదుపు తప్పి ప్రమాదం తృట్టిలో తప్పిన సంఘటన మండలంలోని గౌనూరు రోడ్డులో గురువారం చోటు చేసుకుంది. స్థానికలు తెలిపిన వివరాలు మేరకు మండలంలోని శ్రీధరఘట్ట గ్రామానికి చెందిన అనిల్కుమార్, వినోద్లు ఇద్దరి బొలెరో వాహనలతో గౌనూరు గ్రామం వైపు నుండి వెనక ముందు పోటపోటీగా వచ్చారు. దీంతో అనిల్ కుమార్ వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో డ్రైవర్ అనిల్కుమార్ ప్రమాదం నుండి బయటపడ్డాడు స్థానికులు బోల్తా పడని వాహనాన్ని బయటకు తీసారు. డ్రైవర్లు నిర్లక్ష్యంతో వాహనాలు నడుపుతున్నారని స్థానికులు అవేదన వ్యక్తం చేశారు.

జూదాలు జోలికి వేల్లితే చర్యలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: సంక్రాంతి సందర్భంగా నిర్వహించే కోండి పందాలు, పేకాట ఆడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని బొమ్మనహాళ్ ఎస్ఐ నబీరసూల్ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతు సంక్రాంతి పండుగా రోజులలో సాంప్రదాయ క్రీడలు పేరుతో అంఘిక కార్యకలపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కోడిపందెలు, పేకాట నిర్వహుకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూద క్రీడలు కాకుండా, సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలని ఎస్ఐ సూచించారు. గ్రామాల్లో జూదం జరిగితే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి కట్టుగా సంక్రాంతి పండుగా జరుపుకోవాలని ఎస్ఐ తెలిపారు.

దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర - అనంతపురం క్రైం : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాల వద్ద పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. దేవాలయాలు, పరిసర ప్రాంతాలలో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బందోబస్తు విధుల కోసం పోలీసు సిబ్బంది కేటాయించినట్లు తెలిపారు.దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. భక్తులు అసౌకర్యానికి గురి కాకుండా ఏర్పాట్లు చేసుకునే విధంగా దేవాలయ కమిటీలకు సూచించి నట్లు తెలిపారు.భక్తులు తాకిడి అధికంగా ఉన్న దేవాలయాల వద్ద బ్యారికేడింగ్, క్యూ మెయింటేనెన్స్ తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

నేటి నుంచి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

విశాలాంధ్ర-గుత్తి: మండల వ్యాప్తంగా రాష్ట్ర విద్యాధికారుల ఆదేశాలు మేరకు నేటి నుంచి అనగా ఈనెల 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు గలవని 20వ తేదీ పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని గుత్తి మండల విద్యాధికారి రవి నాయక్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుంచి 19 వరకు సంక్రాంతి సెలవులు కలవని సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఖాళీ సమయంలో పాఠశాలలో ఇచ్చిన హోమ్ వర్క్ లపై సమయం కేటాయించాలని, అలాగే పదోతరగతి విద్యార్థులు ఆన్లైన్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

రెవిన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోనితహసీల్దార్ కార్యాలయంలో గురువారంశింగనమల మండలంలో గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఓబులేసు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా జనరల్ సెక్రెటరీ వాల్మీకి నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమోహన్,నాగరాజు,లు హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రెవిన్యూ సహాయకుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, డిమాండ్ చేశారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల గ్రామ రెవిన్యూ సహాయకులు రామాంజనేయులు,ధనుజయ,శ్రీనివాసులు, వరదరాజులు, నాగరాజు, దేవదాసు , మౌలాలి ,వెంకటేష్,నాగరత్న,ఓబులేసు,ఖాజాబీ , రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమల అధికారుల వైఫల్యం.. సామాన్య భక్తుల ప్రాణాల పాలిట శాపం

విశాలాంధ్ర- రాయదుర్గం : భక్తులకు వైకుంఠవాసుడి దర్శనం చేయించాల్సిన వారే ప్రాణాలు తీస్తుంటే ఇంకెవ్వరిని నమ్ముకోవాలని ఆమ్ ఆద్మీపార్టీ జిల్లా అధ్యక్షులు బి.వెంకటరమణ బాబు ఓ ప్రకటనలో కోరారు బాబు మాటాడుతూ నిన్న రాత్రి జరిగిన వైకుంఠ ఏకాదశి దర్శన టోకెన్స్ వితరణ భాగంలో జరిగిన తొక్కిసలాటలో ఇప్పటికి సుమారు 6 మంది భక్తులు ప్రాణాలు విడిచారు. ఇంకా ఎంతోమంది ఆసుపత్రిలో చికిత్స పొందుతు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు టి.టి.డి. అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

జీ తెలుగులో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - అనంతపురం : జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా జీ వినియోగదారులకు సరికొత్త కార్యక్రమాలను సిద్ధమైందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 వ తేదీ సాయంత్రం 6 గంటలకు విక్టరీ వెంకటేష్ నటించిన సంక్రాంతి సంబరాలకు వస్తున్నాం సినిమాను, 12వ తేదీ సాయంత్రం 5. 30 గంటలకు పాన్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాను, 13వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు సంక్రాంతి సంబరాలు ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్ కార్యక్రమాలను ప్రసారం చేయనున్నామన్నారు. కాకినాడ వేదికగా జరిగిన 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' కార్యక్రమంలో జీ తెలుగు తారలతో పాటు 'విక్టరీ వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్లు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి పాల్గొని అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన మోస్ట్ అవైటెడ్ గ్లోబల్ బ్లాక్ బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాని జీ తెలుగు అందిస్తోందన్నారు. ఈ సినిమా చూసే ప్రేక్షకులకు జీ తెలుగు వాచ్ అండ్ విన్ కాంటెస్టు నిర్వహిస్తోందన్నారు. జీ తెలుగు. మీరు చేయాల్సిందల్లా కల్కి సినిమా చూస్తూ టీవీ స్క్రీన్పై వచ్చే క్యూఆర్ కోడ్ని స్కాన్ చేయడం లేదా www.kalkionzeetelugu.zee5.com లో లాగిన్ అయి కల్కి గేమ్ ఆడి అదిరిపోయే బహుమతులు గెలవచ్చన్నారు. సంక్రాంతి సంబరాలకి కొనసాగింపుగా సంక్రాంతి సంబరాలు ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్ కార్యక్రమంలో యాంకర్ రవి, వర్షిణి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు, జీ తెలుగు తారలు అత్తలు, కోడళ్లు పేరున రెండు టీమ్లుగా ఏర్పడి వినోదం పంచేందుకు పోటీపడ్డారన్నారు. సాగిన ఈ కార్యక్రమాలను జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూడాలన్నారు.

IN THE COURT OF THE XL ADDITIONAL CITY CIVIL AND SESSIONS JUDGE AT BANGALORE
(CCH-41)
O.S. NO.150/2013
BETWEEN:Sri.KRISHNAPPA Since dead by his Lrs., Smt. VIJAYA LAKSHMI.K & OTHERS, R/at No.403, East 5th Lane, ITI Colony, Doorvaninagar, Bengaluru-560016. ...PLAINTIFFS,
AND: Sri. HANUMANTHAPPA AND OTHERS, ...DEFENDANTS,
NOTICE TO PROPOSED DEFENDANTS No.6 AND 41:
6.Sri.MANJU MOHAN GUJJALA HARI, S/o. Narasimhulu Gujjala, Aged about 43 years, R/at 5-2-1/191, Srikanktapuram Extension, Hindupur, Ananthapur District, Andhra Pradesh-515202,
41. Sri. K. SREENIVASA MURTHY, S/o. late K. Venkatasubbayya, Aged about 77 years, R/at No.15-148, SBI Colony, Dharmavaram, Anathapur, Andhra Pradesh-515671.
Whereas, the plaintiffs have filed the suit for Partition and Separate Possession and declaration against the defendants in respect of the suit schedule properties. In the said Suit the plaintiffs have also filed an Impleading Application to implead you both as defendants to the above suit as you both are proper and necessary parties. Take notice that the above matter is posted for hearing on Impleading Application and you both are directed to appear before this Hon'ble Court in person or by a pleader duly instructed on **24th day of January 2025 at 11.00 a.m,** failing which the matter will be heard and determined in your absence.
SCHEDULE
ITEM NO.1: All that piece and parcel of agricultural land bearing Sy.No.298/1, situated at Kalkere Village, K.R.Puram Hobli, Bangalore East Taluk, Bangalore, measuring 1 acre 20 guntas plus 2 acre 20 guntas in all 4 acres having common boundaries and which is bounded on: **East by** : Land of Mallappa,
West by : Land of Pillappa, **North by** : Land of Akkappa and **South by** : Land of Revanna,
Given under my hand and the seal of the Court on 06th day of January 2025.
By Order of the Court
Sd/- Senior Sheristedar
City Civil Court, Bangalore
Advocate for Plaintiffs.
Sri. K. VIJAY KUMAR, Advocate,
No.127, Near Gangamma Temple, Kodigehalli, Sahakaranagar Post, Bangalore-560092.

హోం మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలి



విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులర్పించారు. అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, మంత్రి పదవికి రాజీనామా చేయాలని, శింగనమల నియోజకవర్గం నాయకులు ఏపీ కాంగ్రెస్ పార్టీ మాజీ పిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదేశాల మేరకు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గం నాయకులు, మాజీ జిల్లా ఓబీసీ చైర్మన్ రామ్ చరణ్ యాదవ్, మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచం లోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగమన్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గం నాయకులు, మాజీ జిల్లా ఓబీసీ చైర్మన్ రామ్ చరణ్ యాదవ్, జిల్లా ఓబీసీ నాయకులుబండి రామాంజనేయులు, బుక్కరాయసముద్రం మండల కన్వీనర్, మాడిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఉరవకొండ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను అవమానిస్తూ వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉరవకొండలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సోనియా సీన, బ్యాళ్ల ప్రసాద్, అబ్బాస్ , సుధాకర్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం



విశాలాంధ్ర-రాప్తాడు: విద్యార్థులకు గుణాత్మక నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని మాంటిస్సోరి ఎలీట్ స్కూల్ ఎండీ కృష్ణ భరత్, కరస్పాండెంట్ కృష్ణ సమీరా అన్నారు. మండలంలోని గొల్లపల్లి వద్ద ఉన్న మాంటిస్సోరి ఎలీట్ పాఠశాల వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు గురువారం ఘనంగా జరిగాయి. రాప్తాడు మండలంతో పాటు అనంతపురం నగరం, ధర్మవరం ఇతర ప్రాంతాల విద్యార్థులు ఎంతోమంది ఇక్కడ చదివి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఎదుగుతూ ఎంతో మంది విద్యార్థులను గొప్ప స్థాయికి చేర్చిన విద్యాసంస్థ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చదువుతో పాటు ఆటల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కె.సునీల్ కుమార్, కె.రమా, ప్రిన్సిపాల్ ప్రతాప్ రెడ్డి ఉపాధ్యాయులు బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాధితురాలకు బద్దే నాయక్ చేయూత

విశాలాంధ్ర-సెట్టూరు : కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న బోయ సరస్వతికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆర్థిక సహాయం అందించాడు. మండలం పరిధిలో లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన బోయ సరస్వతమ్మ గత 3 నెలలుగా కిడ్నీలు ఫెయిల్ అవ్వడంతో వారానికి మూడు సార్లు డయాలసిస్ చేయాల్సింది. మందులు రవాణా తదితర వాటి కోసం వారానికి 8 వేల వరకు ఖర్చు అవుతోంది. చికిత్స కోసం చేతిలో చిల్లి గవ్వ లేక,ఎక్కడ అప్పు కూడా ఎక్కువ అవ్వడం వల్ల ఇబ్బంది పడుతున్నప్పుడు. గ్రామ యువకుల సహాయంతో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బద్దేనాయక్ సంప్రదించగా గురువారం మాకొడికి పాఠశాలలో విరామ సమయంలో సరస్వతమ్మ కుమారుడు అశోక్ 15, 000/- ఆర్థిక సహాయంని అందించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. మా గ్రామం వారిని ఆదుకున్నందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు ఈశ్వరమ్మ గ్రామస్తులు లక్ష్మణ్,శ్రీధర్, వంశీ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 10, జనవరి 2025

పక్క గృహాలు మంజూరు చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు పక్క గృహాలు మంజూరు చేయాలని తెలిపారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలువులో భాగంగా పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం రూ.5 లక్షలకు పెంచి ఇవ్వాలని కోరుతూ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘాల ఏఐటీయూసీ సంఘం ఆధ్వర్యంలో గోరంట్ల మండల పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సోమశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సిపిఐడివిజన్ కార్యదర్శి శ్రీరాములు, మండల కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శి వెంకటేష్, నర్సంపల్లి క్రిష్టప్ప, పవర్లూమ్ కార్మికులు రామకృష్ణ, మహేష్, వెంకటేష్, శివ, శంకర, సుకన్య, లోకేష్, సీనా, శేషాద్రి తిరుపాల్ రామచంద్ర మునేంద్ర, సంజీవరెడ్డి, మహిళా నాయకురాలు సుకన్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల రూపురేఖలు మారుస్తాం

విశాలాంధ్ర-రామగిరి : నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలను పూర్తిచేసి వాటి రూపురేఖలు మారుస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రామగిరి మండలం, ముత్యాలంపల్లి గ్రామం నుంచి వెంకటాపురం వరకు జరుగుతున్న పనుల్ని పరిటాల శ్రీరామ్‌తో కలసి గురువారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ సుమారు నాలుగున్నర కిలోమీటర్ల మేర ఉన్న ఈ మార్గంలో రూ.75లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనుల్ని చేపట్టగా ఇప్పటికే పనులు దాదాపుగా పూర్తయ్యాయన్నారు. అలాగే ముత్యాలంపల్లి గ్రామంలో దివంగత పరిటాల రవీంద్ర నిర్మించిన కమ్యూనిటీ భవనానికి మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. పనుల నాణ్యతలో రాజీ పడవద్దన్నారు. ఎగువపల్లి నుంచి పి.ఆర్.కొట్టాల వరకు ఉన్న రోడ్డు మరమ్మతులకు గురైన నేపథ్యంలో దాదాపు రూ.2.70కోట్లతో త్వరలోనే నిర్మాణ పనులు చేపడతామన్నారు. పేరూరు ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న చెరువును కూడా పరిశీలించారు. ఇక్కడ ట్యాంక్ బండ్ తరహాలో బోయలు, కురుబలు, ముస్లింలు, బలిజలు తమ ఆరాధ్యంగా ఉన్న వాల్మీకి, కనకదాసు, టిప్పు సుల్తాన్, శ్రీకృష్ణదేవరాయలు, అంబేద్కర్ విగ్రహాల్ని ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే పార్క్ తరహాలో అభివృద్ధి చేసి చిన్నపాటి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లుగా గ్రామాల్లో రోడ్ల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని ప్రాంతాల్లో రోడ్లకు మోక్షం వచ్చిందన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఇంకా చాలా ప్రాంతాల్లో రోడ్లు వేయాల్సి ఉందని, ప్రాధాన్యత వారిగా పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఎల్.నారాయణచౌదరి, రామ్మూర్తినాయుడు, పరందామయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడుదాం.. ప్రమాదాలను అరికడదాం

విశాలాంధ్ర-కదిరి: హెల్మెట్ వాడుదాం ప్రమాదాలను అరికడదామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆర్టీవో కార్యాలయము నందు హెల్మెట్ వాడకంపై పలువురు వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను పాటించక పోవడంతోనే రోజూ రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను నివారణకు వాహన దారులు సహకరించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు లైసెన్స్ తీసుకోవాలి, సెల్ ఫోన్లో మాట్లాడుతూ ప్రయాణం చేయరాదని, దూర ప్రాంతాలకు వెళ్లి సమయంలో తలకు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. కళాశాలకు వెళ్లే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర-లేపాక్షి : గ్రామీణ ప్రాంతాలలో రైతు సేవా కేంద్రాలను ద్వారా రైతన్నలకు సేవలు అందిస్తున్న సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దని హిందూపురం ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ పేర్కొన్నారు. స్థానిక మండల వ్యసాయా శాఖ కార్యాలయం లో వ్యవసాయాధికారి శ్రీలత అధ్యక్షతన రైతు సేవా కేంద్రం సిబ్బందితో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు గురువారం సమావేశంను నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యవసాయ శాఖలో కొనసాగుతున్న ప్రభుత్వ పథకాలు, వివిధ పథకాలపై ఆయన సమీక్షించారు. అనంతరం ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం రాగికి కనీస మద్దతు ధర రూ.4290లు క్వింటాల్కు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఖరీఫ్లో కందులు పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.7550లు క్వింటాకు కనీస మద్దతు ధర ప్రకటించారని తెలిపారు. వరి పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకుని పంట భీమా పొందుటకు అర్హత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

డీలర్ల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-అమరాపురం: మండలంలో రేషన్ షాప్ డీలర్ల సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీలర్ల సమస్యలపై సమావేశం నందు చర్చించారు. ప్రస్తుతం డీలర్లకు అందుతున్న బియ్యం నందు తూకాలలో చాలా తేడా వస్తున్నట్లు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని డీలర్లు కోరారు. డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ప్లేట్లు గ్లాసులు అందించేందుకు కృషి చేస్తామని డీలర్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

నేడు నిరసనను విజయవంతం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి : నేడు జరిగే నిరసన కార్యక్రమాలను విజయ వంతం చేయాలని జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొ న్నారు. గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలువులో భాగంగా పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం రూ.5 లక్షలకు పెంచి మంజూరు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 10వ తేదీ అన్ని మండల కేంద్రాలలోని తహసీల్దార్ కార్యాలయంలొ వినతిపత్రాలు అందజేయాలని కోరుతున్నామన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో జన సమీకరణ చేయాలని కోరుతున్నామన్నారు. కావున ఈ కార్యక్రమ జయప్రదానికి జిల్లాలోని పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకత్వం కృషి చేయవలసిందిగా కోరుతున్నాను.

న్యాక్ బృందం పర్యటన

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో ఈ నెల 8,9 తేదీలలో నేషనల్ అసెస్ మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ బృందం పర్యటించడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ డా.జె.సదాశివ భట్ "న్యాక్ ఛైర్ పర్సన్" డా.అనిల్ ఓజా "కో-ఆర్డినేటర్",డా.బాబన్ తైవాడే "మెంబరు"గా న్యాక్ బృంద సభ్యులుగా విచ్చేయడం జరిగిందన్నారు. ఎన్.సి.సి కేడేట్ల ఘన స్వాగతంతో కార్యక్రమం మొదలు కాగా, గత ఐదేళ్ళలోని కళాశాల అభివృద్ధిని, విద్యా కార్యకలాపాలను న్యాక్ సభ్యులకు తెలియజేశారు. న్యాక్ ప్రమాణాలతో కళాశాలలో వున్న మౌలిక వసతులు, బోధన, పరిశోధన వంటి అంశాలతో పాటు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసి వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యుయేసి కో-ఆర్డినేటర్ ఏ.కిరణ్ కుమార్, న్యాక్ కో-ఆర్డినేటర్ ఎస్.పావని, ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందించండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని అన్నా క్యాంటీన్ల ద్వారా ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని, అల్పాహారాన్ని అందించేలా కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గల డొక్కా సీతమ్మ అన్న క్యాంటీన్‌ను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి అక్కడ అల్పాహారం చేస్తున్న వారితో మాట్లాడి భోజనం రుచిగా ఉన్నదా? లేదా? మెనూ ప్రకారం జరుగుతున్నదా అని వారు అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత కూడా తప్పకుండా పాటించాలని సిబ్బందికి వారు సూచించారు. ఈ కార్యక్రమంలో శాలరీ ఇన్స్పెక్టర్ శ్యామ్సన్, కేశవ పాల్గొన్నారు.

కిషోర్ వికాసంపై మండల స్థాయి శిక్షణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ సిడిపిఓ లక్ష్మీ ఆధ్వర్యంలో కిషోర్ వికాసంపై మండల స్థాయి శిక్షకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో భేటీ బచావో- బేటి పడావో అన్న అంశంపై పలు వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాల నేరస్తులు నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కిషోర్ వికాసం అనే కార్యక్రమాన్ని చేపట్టారు. కిషోర్ బాల బాలికల సర్వతో ముఖాభివృద్ధి కొరకు మండల స్థాయిలో కమిటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుణ, లత, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, సచివాలయ సిబ్బంది, ఐ సి పి ఎస్ సిబ్బంది మురళి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-పుట్టపర్తి: పుట్టపర్తి మండలం గంటల మారెమ్మ కనుమ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో ఓవ్యక్తి తీవ్రగాయాల పాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాగేపల్లికి చెందిన శంకరప్ప, గీతమ్మ భార్యాభర్తలు తమ ఇద్దరు పిల్లలతో కలిసి అంత్యక్రియలకు వెళ్లి ద్విచక్ర వాహనంలో తిరిగి బాగేపల్లికి వెళ్తున్నారు. వీరు గంటల మారమ్మ కనుమ వద్ద హైవే పనులు జరుగుతుండగా ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ వాహనం వెనుక నిలిపించారు. వీరిని గమనించని టిప్పర్ డ్రైవర్ లారీని వెనుకకు తీయగ ద్విచక్ర వాహనం తిప్పరకు తగిలి శంకరప్ప కుడి కాలు పూర్తిగా విరిగిపోయింది. గీతమ్మ తన ఇద్దరు పిల్లలు స్వల్ప గాయాల పాలయ్యారని తెలిపారు. క్షతగాత్రులను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పుట్టపర్తి రూరల్ పోలీసులు తెలిపారు.

నేటి నుంచి గోకుల ప్రారంభోత్సవాలు

విశాలాంధ్ర - అగళి : మండలంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గోకుల ప్రారంభోత్సవాన్ని శుక్రవారం నుంచి నిర్వహిస్తునట్లు ఎంపీడవో యాదవేంద్ర ఏపీవో శివన్న తెలిపారు. ఈ గోకుల ఉత్సవాలు ఈనెల 10న ఇనగలూరు హళ్లికేరా,మధు డి,రావు డి, బ్యాడిగెర, గ్రామాల్లో 11న నరసాంభూది, కోడిపల్లి గ్రామల్లో 12 న అగళి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మండల అధ్యక్షులు జడ్పిటిసి మండల ఉపాధ్యక్షులు అధ్యక్షులు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు విఒేలు గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొనాలని విజయవంతం చేయాలని వారు కోరారు.

అమ్మకు వందనం పథకాన్ని వెంటనే అమలు చేయాలి

విశాలాంధ్ర - హిందూపురం : రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఆనాడు అమలులో ఉన్న అమ్మ ఒడి పథకాన్ని పేరు మార్చి తల్లికి వందనం అనే పేరుతో కుటుంబంలో చదువుతున్న ప్రతి పిల్లాడికి సంవత్సరానికి 15వేల రూపాయలు ప్రకారం ఇస్తామని ప్రజలకు వాగ్దానం చేసింది. అయితే ఈ విద్యా సంవత్సరం 2024 2025 ముగియడానికి గడువు సమీపిస్తున్నా ఇంతవరకు అమ్మకు వందనం డబ్బులు తల్లుల ఖాతాలో వేయకపోగా వచ్చే విద్యా సంవత్సరం జూన్, జూలై నెలలో ఇస్తామని చెప్పడం సరి అయింది కాదని, ఎంతోమంది తల్లిదండ్రులు వారి పిల్లలకు అమ్మకు వందనం డబ్బులు వస్తాయని తమకు ఆర్థికంగా కొంత వెసులు బాటు కలుగుతుందని ఆశిస్తూ ఉన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణం తాను ఇచ్చిన హామీ మేరకు అమ్మకు వందనం డబ్బులు తల్లుల ఖాతాకు జమచేసి వారికి ఆర్థిక వెసులుబాటు కల్పించడంతోపాటు, చదువుకోవడానికి కావలసిన ప్రోత్సాహక పరిస్థితిని కల్పించాలని ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ కె. మల్లిక్ దత్ కుమార్, కన్వీనర్ ఎం.రామాంజినేయులు తదితరులు కోరారు.

104 ద్వారా ప్రజల వద్దకే వైద్య సేవలు

విశాలాంధ్ర-సంబులపూలకుంట: 104 ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు అందిస్తున్నామని మండల విద్యాధికారి డా.ఆనంద్ వర్ధన్ పేర్కొన్నారు. ప్రతి రోజు మండలంలోని ఒక్కో గ్రామానికి 104 సంచార వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. గురువారం పి.కొత్తపల్లి పంచాయతీ దిగువతూపల్లి గ్రామంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో బిపి,షుగర్ వ్యాధిగ్రస్తులకు ఇతర వ్యాధులకు మందులు పంపిణీ చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

తిరుమలలో జరిగిన ఘటన బాధాకరం

విశాలాంధ్ర-నంబులపూలకుంట : తిరుమలలో శ్రీవారి దర్శనానికి వెళ్లిన భక్తులు చనిపోవడం చాలా బాధాకరమని బిజెపి మైనార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్,మండల అధ్యక్షుడు షేక్ బాబ్జాన్ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామివారి దర్శనార్థం లక్షలాదిగా భక్తులు వస్తారని ముందుగానే అంచనా ఉన్నప్పటికీ టీటీడీ పాలకమండలి, అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, ఇది తగదని పేర్కొన్నారు. తొక్కిసలాటలో మరణించిన ప్రతి కుటుంబానికి టీటీడీ లో ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల బిసి మోర్చా అధ్యక్షుడు వెంకట రమణ,మైనార్టీ మోర్చా అధ్యక్షుడు చాంద్ బాషా తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో రన్నర్‌గా ఉమ్మడి జిల్లా జట్టు

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీలో రన్నర్ గా ఉమ్మడి అనంత జట్టు నిలిచినట్లు ప్రభుత్వ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మేరీ వర కుమారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరులో ఈనెల ఆరవ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో ఉమ్మడి అనంత జిల్లా జట్టు రన్నర్గా నిలిచినట్లు వారు తెలిపారు. గుంటూరులో జరిగిన ఫైనల్ టోర్నీలో కర్నూల్ ఉమ్మడి అనంత జిల్లా జట్టు తలపడగా కర్నూలు జట్టు విన్నర్గా ఉమ్మడి అనంత జిల్లా జట్టు రన్నర్ గా నిలవడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి అనంత జిల్లా జట్టు తరపున తమ పాఠశాల విద్యార్థి బృందమును మెడల్ కూడా సాధించడం జరిగిందని తెలిపారు. దీంతో బృందా అనే విద్యార్థిని పాఠశాల హెచ్ఎం మేరీ వర కుమారి తో పాటు పిఈటి అశ్విని ఉపాధ్యాయులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

వాల్మీకులకు రిజర్వేషన్ కల్పించాలి

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షురాలు కాయల శ్రావణి, మండల అధ్యక్షురాలు నాగవేణి డిమాండు చేశారు. తహసీల్దార్ కార్యాలయం మందు గురువారం వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అనంతాచారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు మద్దిలేటి మనోహర్, మిట్టపల్లి వెంకటస్వామి, గంగాధర, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంక్రాంతి ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు, సాయి నగర్ లో గల శిరిడి సాయిబాబా ఆలయంలో షిరిడి సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అధ్యక్షులు వీరనారాయణ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అధ్యక్షుడు వీరనారాయణ మాట్లాడుతూ ఈ పోటీల్లో 20 మంది మహిళలు పాల్గొనడం జరిగిందని, ముగ్గుల పోటీలలో ప్రతిభ ఘనపరిచిన వారికి బహుమతులు కూడా పంపిణీ చేశారు. ఇందులో మొదటి బహుమతి ప్రసన్నలక్ష్మి, ద్వితీయ బహుమతి పావని, తృతీయ బహుమతి కళావితులకు ఆలయ కమిటీ ప్రతినిధులు బహుమతులను అందజేశారు. ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టిసి నారాయణరెడ్డి కోశాధికారి జయ సూర్యనారాయణ, డైరెక్టర్లు సూర్యప్రకాశ్, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రహదారి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-కొత్తచెరువు : మండల పరిధిలోని బండ్లపల్లి పంచాయతీలోని ఎర్ర పల్లి గ్రామ సమీపంలో ఉన్న అమాసమ్మ ఆలయం వద్దకు వెళ్లే రహదారి సమస్యను పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, తాసిల్దార్ నీలకంఠా రెడ్డి, గురువారం వాటిని పరిశీలించి సమస్యను పరిష్కరించారు. ఈ రహదారి సమస్య గత మూడు సంవత్సరాలుగా రైతులు అక్కడికి వెళ్లకుండా మూసి వెయ్యడముతో రాకపోకలు స్తంభించిపోయాయి. దీనితో ఆయా గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు సంఘటనా స్థలానికి వీరు వెళ్లి రైతులతో చర్చించి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్, సర్వేర్ సురేష్, విఆర్ఓ ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధన దిశగా ముందుకు వెళ్లాలి

జాబ్ మేళాకు విశేష స్పందన..

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా ధర్మవరంలోని సిఎన్బి కళ్యాణ మండపంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో 99 కంపెనీల ప్రతినిధులు యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా జాబ్ మేళాలో పాల్గొన్న యువతీ యువకులతో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి ఫోన్ ద్వారా మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు రాలేకపోయినందుకు బాధపడుతున్నానన్నారు. తిరు పతిలో జరిగిన ఘటన గురించి ఫోన్లో వివరించారు. ఒక వ్యక్తి ఉద్యోగం పొందాలంటే ఎక్కడికో వెళ్లి అక్కడ అనేక ఇబ్బందులు ఎదుర్కోవాలని, ఈజాబ్ మేళాలలో అటువంటి ఇబ్బందులు లేకుండా ఉద్యోగం పొందవచ్చున్నారు. నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మేళాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అనంతరం మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు మాట్లాడుతూ వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆధ్వర్యంలో ఆయన కుమార్తె సంస్కృతి పేరు మీద ఉన్న సాంస్కృతి స్వచ్ఛంద సేవ సంస్థ ట్రస్ట్ ద్వారా ధర్మవరం నియోజకవర్గంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ,యువకుల అందరికీ కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి, అనే టువంటి ఒక సంకల్పంతో రాష్ట్రంలోనే ప్రముఖ లైనటువంటి 99 కంపె నీల ప్రతినిధులుతో ఉపాధి కల్పించేటువంటి ఈ జాబ్ మేళాకు నియోజకవర్గ వ్యాప్తంగా 5,121 మంది అధిక సంఖ్యలో నిరుద్యోగులు యువతి యువకులు ఇంటర్వ్యూ లో పాల్గొన్నారు అందులో 1,668 ఉద్యోగాలు పొందారని అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంపెనీ హెచ్ఆర్ లందరికీ మొమెంటులు అందించారు. తదనంతరం ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ ఈ జాబ్ నెలకి దాదాపు 99 కంపెనీస్ హాజరయ్యాయని, ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశామని, రాబోయే రోజులలో మరిన్ని జాబ్ మేళాల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని జిల్లాల్లో జరుగుతున్నటువంటి స్కిల్ హబ్‌లలో ప్రస్తుతటెక్నాలజీతో ఉన్నటువంటి శిక్షణలు అందజేసి ఉపాధి కల్పిస్తామని తెలియజేశారు.

ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

విశాలాంధ్ర ఎఫెక్ట్ (EFFECT)

విశాలాంధ్ర-పుట్టపర్తి : మండల పరిధిలోని జగరాజుపల్లిలోని ఆదర్శ పాఠశాలను ఎంఈఓ ఖాదర్ వలీ తనిఖీ రుణాలు చేశారు. గురువారం జగరాజుపల్లిలోని ఆదర్శ పాఠశాల వసతిగృహంపై వచ్చిన వార్తా కథనాలకు మండల విద్యాశాఖ అధికారి ఖాదర్ వలీ స్పందించారు. ఆదర్శ పాఠశాల వసతిగృహానికి ఎంఈఓ ఖాదర్ వలీ స్వయంగా వెళ్లి పరిశీలించినట్లు తెలిపారు. వార్తా కథనాల్లో వచ్చిన ప్రతి ఒక్కటి వాస్తవాలు అని పేర్కొన్నారు. వసతి గృహంలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్య స్తంగా తయారయ్యిందని, బిల్డింగ్ శిథిలావస్థకు చేరిందని, కిటికీలకు తలుపులు లేవని, మరుగుదొడ్లకు తలుపులు విరిగి ఉండడం గమనించినట్లు పేర్కొన్నారు. వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినుల నుంచి వివరాలు ప్రతి ఒక్కరితో సేకరించినట్లు తెలిపారు. ఒక్కొక్క రోజు ఉడికీ ఉడకని భోజనం వడ్డిస్తుండడం కూడా బాలికలు తెలిపినట్లు ఖాదర్ వలీ తెలిపారు. దీనిపై పూర్తి వివరాలు సేకరించి జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్పకు పంపుతున్నట్లు పేర్కొన్నారు.

గర్భిణీలకు పౌష్టికాహారం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మండలంలోని ఎన్ ఎస్ గేట్ పి. హెచ్. సి లో గురువారం గర్భిణీ స్త్రీలకు డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ కార్యక్రమంలో భాగంగా 65మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి నాయక్ గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సి.కె.పల్లి ఎస్ఐ సత్యనారాయణ తన సొంత ఖర్చులతో గర్భిణీ స్త్రీలకు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి మొత్తం 100 మందికి భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి నాయక్, సీహెచ్ఓ గోవిందమ్మ,పి.హెచ్.ఎన్ ఓ,పద్మావతి, సూపర్వైజర్లు రామ లక్ష్మి, వెంకటనారాయణ, ఎంఎల్.హెచ్పీలు,ఏ.ఎన్.ఎంలు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి వీల్ చైర్ ప్రదానం

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని ఏంఆర్సి కార్యాలయం నందు గల భవిత కేంద్రం నందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోరంట్ల మండల విద్యాధికారి శ్రీ జాన్ రెడ్డప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాతలు డాక్టర్. లేట్ బైసాని రవిశంకర్ జ్ఞాపకార్థం దివ్యంగురాలైన విద్యార్థికి వీల్ చైర్ ప్రదానం చేశారు,ఈ కార్యక్రమంలో స్థానిక లైన్స్ క్లబ్ అధ్యక్షులు రాజేష్, ట్రెజరర్ దస్తగిరి, నాగరాజు సభ్యులు గిరిధర్ గౌడ్,డీకేశ్రీనివాసులు,మిడతల శ్రీనివాసులు, జయ లక్ష్మి మేడం,మెడికల్ స్టోర్ శివ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర, చాంద్ భాష,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. దాతలు మాట్లా డుతూ లైన్స్ క్లబ్ తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించడానికి మా వంతు కృషి చేస్తామని తెలియజేశారు. లైన్స్ క్లబ్ తరఫున వారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గౌస్ లాజం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యంతర భృతి సరెండర్ లీవుల చెల్లింపులు పిఎఫ్ రుణాలు ఏపీ జె ఎల్ ఐ రుణాలు పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని సిపిఎఫ్ రద్దు చేయాలని కోరుతూ ధర్నా కార్యక్రమాన్ని డిటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు.

అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో వ్యాసరచన పరీక్షలు

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులకు అడవుల వల్ల లాభనష్టాలు గురించి గురువారం వ్యాసరచన పరీక్షలు నిర్వహించారు, ఈ సందర్భంగా అటవీ శాఖ బీట్ ఆఫీసర్లు రామకృష్ణ, రాహుల్ మాట్లాడుతూ అడవులను పెంచడం వల్ల ఎన్నో లాభదాయకమైన ఉపయోగాలు ఉన్నాయని విద్యార్థి దశ నుంచే అడవుల పట్ల అవగాహన కలిగి ఉండాలని వారు విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అటవీ శాఖ తరఫున బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రియాజ్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పదో తరగతి మోడల్ పేపర్స్ పంపిణీ

విశాలాంధ్ర-పెనుకొండ: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల కోసం రూపొందించే ఎస్ ఎస్ సి మోడల్ పేపర్స్ ను ఎన్డీఏ పట్టణ నాయకులు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, నారాయణ స్వామి తెలుగు నాడు విద్యుత్ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, మాధవ నాయుడు,ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంట్రల్, దర్గాపేట ఉర్దూ ఉన్నత పాఠశాల, గిరిజన గురుకుల బాలికల హాస్టల్‌లలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్తులందరికీ మోడల్ పేపర్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, రామకృష్ణ, కవిత, స్వర్ణలత, గోవిందరావు కూటమి నాయకులు మాట్లాడుతూ ఈ మోడల్ పేపర్ నుంచి గత ఏడాది 70 నుంచి 80 మార్కుల ప్రశ్నలువచ్చాయి కాబట్టి, ఈ మోడల్ పేపర్సను గ్రామీణ విద్యార్థుల శ్రేయస్సుకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదో తరగతి స్టడీ మెటీరియల్ పంపిణి

విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని కోటపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న 12 మంది విద్యార్థులకు గురవారం యుటిఎఫ్ నాయకులు,సత్యన్న సేన కొక్కంటి క్రాస్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రచురించి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్నాదన్నారు. మండల యూటీఎఫ్ నాయకులు బాలకృష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చండి

విశాలాంధ్ర-అమరాపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించి న్యాయం చేయాలని రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షుడు బంగారు కృష్ణ మూర్తి ఆదేశాల మేరకు అమరాపురం మండల తహసిల్దార్ కార్యాలయం నందు శుక్రవారం వాల్మీకి బోయ కులస్తులు వినతి సమర్పించారు. ఈ కార్యక్రమం నందు రాష్ట్ర వాల్మీకి సంఘం ఉపాధ్యక్షుడు జి.టి.అనిల్ కుమార్,ఎంపీపీ ఈరన్న, బై రాజు, హనుమంతరాయ, మంజునాథ్, రామ్మూర్తి, సతీష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 10, జనవరి 2025

ఒత్తిడి దూరం... విజయమే లక్ష్యం

పరీక్షల్లో మార్పులతో పదవ తరగతి విద్యార్థులకు ఊరట

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: అకాడమిక్ పరీక్షలు ,పోటీ పరీక్షలు ఇలా ఏమైనా సరే విద్యార్థులు కాస్త ఆందోళన చెందుతుంటారు ఎలా రాస్తామో సమయానికి జవాబులు గుర్తుకొస్తాయా చదివిన ప్రశ్నలు ఉంటాయా ఇలా ఎన్నో సందేహాలు మదిలో తలెత్తుంటుంటాయి. ప్రధానంగా పదవ తరగతి పరీక్షా అంటే అనగానే ఎక్కడలేని హడావుడి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వీటిపై ప్రత్యేక ఆసక్తి కనబరుస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి గా బాధ్యతలు తీసుకున్న తర్వాత పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఒత్తిడి తగ్గించాలని నిర్ణయించారు. ఆ మీ రకు ప్రతిపరీక్షకు ఒకరోజు విరామం ఇచ్చారు. ఇది తమకు ఎంతో గాను ఉపకరిస్తుందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆరు సబ్జెక్టులు ...ఏడు పేపర్లు... పదవ తరగతి పరీక్షలు మార్చి 17 నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్నారు. సాంఘిక శాస్త్రం పరీక్షకు రంజాన్ పర్వదినాన్ని బట్టి మార్చి

31 లేదా ఏప్రిల్ ఒకటో తేదీన నిర్వహించాలనేది ప్రభుత్వం ప్రకటించాల్సి ఉంది .పరీక్షల షెడ్యూల్ ను ఇప్పటికీ విడుదల చేసింది. గతంలో ప్రతి సబ్జెక్టుకు రెండు పేపర్లు ఉండేవి .సెలవు రోజున తప్ప వరుసగా పరీక్షలు జరిగేవి దీంతో విద్యార్థులు ఒత్తిడికి గురయ్యారు .ప్రస్తుతం ఆరు సబ్జెక్టులకు ఏడు పేపర్లు ఉంటాయి .సైన్స్ సబ్జెక్టు తప్ప మిగిలిన అన్ని సబ్జెక్టులకు వంద మార్కులకు ఒక రోజే పరీక్ష జరుగుతుంది భౌతికశాస్త్రం ,జీవశాస్త్రం ఒక్క సబ్జెక్టుకు 50 మార్కులు రెండు రోజులపాటు పరీక్షలు నిర్వహిస్తారు. గతంలో ఒక పరీక్ష పూర్తయిన మలిశెట్టి రోజు మరో పరీక్ష రాయలసీ ఉండేది. కూటమి ప్రభుత్వం పదవ తరగతి పరీక్షలు ప్రతి పరీక్షకు ఒక రోజు విరామం ఇవ్వడం వల్ల మెదడుకు కొంత విశ్రాంతి లభించి తరువాత పరీక్ష బాగా రాశి అవకాశం ఉంటుందని విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. బొమ్మనహల్లి మండలం లోని దర్గా హెూన్నూర్ ,గోవిందవాడ, కలవల్లి ,ఉద్దేహాళ్ ,బొమ్మనహాల్ ,లింగ దహాళ్ , ఉంతకల్ తదితర గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలో మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధనమవుతున్నారు. ఇదే తొలిసారి ఎంఈఓ 2 మల్లికార్జున బొమ్మనహాళ్..పదో తరగతి పరీక్షల నిర్వహణకు ఒక్క రోజు గ్రామం రావడం ఇదే తొలిసారి. ఈ సమయం విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుంది. దూ ర ప్రాంతాల విద్యార్థులు పరీక్ష కేంద్రం నుంచి ఇంటికి చేరుకోవడం సాయంత్రం అవుతుంది. మర్నాడు మరో పరీక్షకు హాజరు కావాలంటే, సహంజగానే ఒత్తిడికి గురవుతుంటారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో విద్యార్థులకు మేలు చేకూ రుతుంది.

పియం సూర్య ఘర్-ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా పొందడానికి కేంద్ర ప్రభుత్వ పథకమైన పి యం సూర్య ఘర్-ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యుత్ శాఖ ఏఈ సాలేహా బాషా పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా సౌర విద్యుత్ సంస్థాపన కొరకు కిలో వాట్ కు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందని తెలిపారు. కిలో వాట్‌కు పది చదరపు అడుగుల సామర్థ్యం ఉన్న ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానల్ అమర్చుకోవచ్చని, ఈ పథకం ఇల్లు,చిన్న కుటీర పరిశ్రమలకు ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు.వారికి ఉపయోగం ఉన్న కరెంటు వాడుకున్న తర్వాత మిగులు విద్యుత్తును మీటర్ ద్వారా గ్రిడ్ కు అనుసంధానం చేయబడుతుంది. మిగులు విద్యుత్ యూనిట్ కు 2.06 రూపాయల చొప్పున ఆదాయం పొందవచ్చునని, లేదా నెలసరి బిల్లులో మినహాయింపు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ పథకంలో 1 కెవి,2 కెవి సామర్థ్యానికి 35 శాతం సబ్సిడీ రూపంలో తిరిగి లబ్ధిదారులు పొందుతారని తెలిపారు. షెడ్యూలు కులాలు,షెడ్యూలు తెగులు కులాలకు ఈ పథకం ఉచితంగా వర్తిస్తుందన్నారు. టాటా,అదానీ, విక్రమ్ కంపెనీల ఉత్పాదకాలు ఎంచుకోవచ్చన్నారు.

నేడు మినీ గోకులాలు ప్రారంభం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండలం పరిధిలో పల్లె పండుగ మినీ గోకులం ప్రారంభోత్సవాలు కార్యక్రమం లో భాగంగా పశువులు గొర్రెల షెడ్స్ శుక్రవారం ప్రారంభోత్సవాలు జరుగుతాయని ఏపీవో అప్ప స్వామి నాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలో దేమకేతేపల్లి పంచాయతీ లోని బ్రహ్మేశ్వరం పల్లి, తమ్మి నాయన పల్లి, టేకులోడు పంచాయతీలోని ఆరు మాకులపల్లి, కోడూరు పంచాయతీలోని కె వడ్డేపల్లి ఆయా గ్రామాల పరిధిలోని ప్రజా ప్రతినిధుల అద్వర్యం లో ప్రారంభించబడునని తెలిపారు.

ఘనంగా తిరుమన సేవ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీనివాస నగర్‌లో గల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ, వైకుంఠ ఏకాదశి మహెూత్సవ వేడుకలు ఈనెల ఏడవ తేదీ నుంచి 11వ తేదీ వరకు అంగరంగ వైభవంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మూడవరోజు స్వామివారికి తిరుమల సేవ, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన తదితర కార్యక్రమాలను అర్చకులు రాజేష్ ఆచార్యులు,మోహనా స్వామి వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. అనంతరం కలాన్యాసము, పంచామృతాభిషేకము, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, జ్వాలా కుష్మాండ చేదన, కలస ఉద్వాసన, తదితర కార్యక్రమాలను కూడా అర్చకులు నిర్వహించారు. అనంతరం వివిధ హెూమాలను కూడా నిర్వహించిన వైనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్ తో పాటు జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు చెన్నం శెట్టి రమేష్ కుమార్, ఆలయ శ్రీవారి సేవకులు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

బాబా భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రైల్వే స్టేషన్లో ప్రశాంతి నిలయం నుండి నర్సాపూర్ ఎక్స్ప్రెస్ కు పాడేరు కు పోవుచున్న 90 మంది పుట్టపర్తి బాబా భక్తాదులకు ధర్మవరంలోని శ్రీ సత్య సాయి సేవ సమితి శుభదాసు భజన మందిరం సేవాదళ్ సభ్యులు భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సేవాదళ్ సభ్యులు స్వయంగా 90 మందికి వడ్డెన చేసి పంపించారు. తదుపరి బాబా భక్తాదులు సుబ్బదాసు భజన మందిరం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రైల్వే స్టేషన్ స్టేషన్ మాస్టర్ మాట్లాడుతూ ధర్మారం రైల్వే స్టేషన్లో శ్రీ సత్య సాయి సేవ సమితి వారు గత కొన్ని సంవత్సరాలుగా ఇటువంటి సేవా కార్యక్రమాలతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషించేదగ్గ శుభదాయకమని తెలిపారు. రైల్వే స్టేషన్లోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తరఫున సేవా సమితికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శుభదాసు భజన మందిరం సేవాదళ్ సభ్యులు మాట్లాడుతూ దాతల సహాయ సహకారంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం మా యొక్క కర్తవ్యమని, పుట్టపర్తి బాబా సందేశించిన మేరకే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదిమంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-ఒడిసి రూరల్ : తెలుగుదనం ఉట్టిపడే విధంగా రెయిన్బో పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సాంప్రదాయ వస్త్రధారణతో చూపరులను కనువిందు చేశారు. పాఠశాలలో రంగవల్లుల పోటీలు,పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయ సింహ రెడ్డి, మాధవి,లక్ష్మీదేవి, శ్రీదేవి, రెడ్డమ్మ, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక పట్ల హర్షం

విశాలాంధ్ర-పెనుకొండ: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జరిగిన స్వర్ణోత్సవ మహాసభలలో జరిగిన ఎన్నికలలో కార్యదర్శిగా ధర్మవరం పట్టణానికి చెందిన ప్రస్తుత శ్రీ సత్యసాయి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి ఏకగ్రీవంగా ఎనన్నికైన సందర్భంగా సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా కమిటీ పత్రికా ముఖంగా శుభాకాంక్షలు, అభినందనలు తెలియచేసారు. బుధవారం రోజున కాకినాడ నగరంలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు జరిగిన 17వ విద్యా వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహాసభల నందు రాష్ట్ర నాయకత్వం ఏకగ్రీవంగా ఆయన్ను రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడం అభినందనీయమని తెలిపారు,శెట్టిపి జయచంద్రా రెడ్డి రామగిరి మండలంలో ఉపాధ్యాయుడిగా చేరి యుటిఎఫ్ కార్యకర్త నుండి, మండల అధ్యక్షుని స్థాయి నుండి ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శిగా, కోశాధికారిగా, గౌరవ అధ్యక్షులుగా, అధ్యక్షులుగా, ఉమ్మడి అనంతపురం జిల్లా ఫ్యాప్టో చైర్మన్ గా పనిచేసి, ప్రస్తుతం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.రాష్ట్ర నాయకులు 50 సంవత్సరాల తర్వాత మొట్ట మొదటిసారిగా దక్షిణ ప్రాంతమైన సత్య సాయి జిల్లా ప్రాంతానికి అవకాశం ఇచ్చి ఎన్నిక చేయడంపట్ల శ్రీ సత్య సాయి జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యాయ బృందం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

రీసర్వే ప్రాజెక్ట్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని ఏకేడి హళ్లి గ్రామంలోపైలెట్ ప్రాజెక్టు రీ సర్వే కార్యక్రమంపై గురువారం రెవిన్యూ సిబ్బంది టిడిపి నాయకులు అవగాహన ర్యాలీ చేపట్టారు, ఈ సందర్భంగా తాహసిల్దార్ సుబ్బారావు ఆర్ ఐ చంద్రశేఖర్ మండల పార్టీ కన్వీనర్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఎ కె డి హళ్లి గ్రామం లో అవగాహన ర్యాలీ చేపట్టి అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రీ సర్వే ప్రాజెక్టు కింద ఎ కె డి హళ్లి ని ఎంపిక చేసిందని కావున పైలట్ ప్రాజెక్టులోని గ్రామాలరైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 474 ఎకరాలు దాదాపు 200 మంది వరకు రైతులు సాగులో వున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సుబ్బారావు ఆర్ఐ చంద్రశేఖర్ గ్రామ కార్యదర్శి సూర్యప్రకాష్, సర్వేయర్ దేవరాజ్ మండల కన్వీనర్ కుమార్ స్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు అన్నదానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రధానమంత్రి సురక్షిత అభియాన్ కార్యక్ర మంలో భాగంగా గురువారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలు వారి సహాయకులు మరియు సిబ్బందికి రాకెట్ల గ్రామానికి చెందిన ముత్తులూరు ఓబులే సప్పు భార్య కీ శే ముత్తులూరు వెంకటమ్మ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు మరియు కుటుంబ సభ్యులు రాకెట్ల మాజీ సర్పంచ్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు నాగరాజు, శ్రీనివాసులు, నరసింహులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల శ్రీ నాగార్జున ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు బాలాంజ నేయులు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలతో ముగ్గుల పోటీలు, గాలిపటం తయారీ, చిన్నపిల్లలకు రేగిపండ్లతో భోగి స్నానాలు, భోగిమంటలు వేసి, భోగి మంటలు చుట్టూ చిన్నారుల నృత్యం అందరినీ ఆకట్టుకుంది.

పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో... పట్టణంలోని ఎల్పీ సర్కిల్లో గల పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జున తెలిపారు. అనంతరం ప్రతిభకాన్ని పరిచిన విద్యార్థినిలకు బహుమతులను ప్రధానం చేశారు. కరెస్పాండెంట్ సాయి, డైరెక్టర్ జగదీష్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థినీలు పాల్గొన్నారు.

శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో.. పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు వద్దగల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో కరెస్పాండెంట్ భాస్కర్ రెడ్డి డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థినిల నడుమ సంక్రాంతి

సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. భోగి మంటలతో పాటు గ్రామీణ సాంప్రదాయ పద్ధతిలో నృత్యాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్ అధ్యాపకులు శ్రీనివాసులు, హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో... పట్టణంలోని సూర్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద రంగురంగుల హరివిల్లులతో తీర్చిదిద్ది పండుగలను జరుపుకోవడం మన ఆనవాయితీ అని తెలిపారు. అనంతరం ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ నరేంద్రబాబు తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాకతీయ విద్యా నికేతన్ పాఠశాలలోబీ! పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలను కనుల పండుగ జరుపుకున్నారు. రంగురంగుల ముగ్గులతో రకరకాల పూలతో గొబ్బెమ్మలు భోగిమంటలు పాల పొంగులతో అందంగా అలంకరించారు. సంక్రాంతి శుభాకాంక్షలు కరస్పాండెంట్ నిర్మలాదేవి, ఉపాధ్యాయ బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రూప రాజా పిసిఎంఆర్ పాఠశాలలో... మండల పరిధిలోని నాగులూరు వద్దగల రూపా రాజా పిసిఎంఆర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాలను అంటాయి. ఈ సందర్భంగా విద్యార్థులు హరిదాసు, గంగిరెద్దు, రైతు, పల్లెపడుచు వేషధారణలతో అందరినీ అలరించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రూప రాజా కృష్ణ, కరెస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - కదిరి టౌన్ : ముక్కోటి ఏకాదశి సందర్భంగా కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అత్యవసర సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం తిరుపతిలో జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు. తిరుపతిలో జరిగిన ఘటన మనందరిపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీవారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తాదులు విచ్చేస్తారు, అందరి సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అప్రమత్తంగా ఉండాలని భక్తాదులకు విజ్ఞప్తి చేశారు. భక్తాదులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మేమందరం కలిసికట్టుగా పని చేస్తామన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా కదిరిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పలు శాఖల అధికారులతో కదిరి ఎమ్మెల్యే కందికుంట

వెంకటప్రసాద్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. శ్రీవారి దర్శనానికి పలు రాష్ట్రాల నుండి భారీగా భక్తాదులు విచ్చేస్తున్నడంతో కల్పించాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతు తిరుపతిలో జరిగిన ఘటన దురదృష్టకరమైన ఘటనని తిరుపతిలో జరిగిన ఘటన మనందరిపై బాధ్యత పెరిగిందన్నారు ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీవారి దర్శనానికి భారీగా భక్తాదులు విచ్చేస్తారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు.

జిఎస్ఎస్‌వో అధ్యక్షుడిని సన్మానించిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - నంబులపూలకుంట : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గీర్వాణీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు దండే గంగ శేఖర్ ని ఘనంగా సన్మానించారు.గత 6 సంవత్సరాలుగా గీర్వాణీ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున ఆయన చేసిన పేద విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ మరియు వైద్య శిబిరాలు ఏర్పాటు తదితర సేవా కార్యక్రమాలు గుర్తుచేశారు. మండల విద్యాధికారి సుబ్బిరెడ్డి మరియు ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ చిన్న వయస్సులోనే సేవా దృక్పథంతో గీర్వాణీ స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి తద్వారా సేవా కార్యక్రమాలు చేయడం గర్వించదగిన విషయమని కొనియాడారు.అలాగే ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి మరియు గౌరవాధ్యక్షుడు రామాంజులు యాదవ్ మాట్లాడుతూ దండే గంగ శేఖర్‌ని ఆదర్శంగా తీసుకుని సమాజంలో తమ వంతు బాధ్యతగా చేదోడు వాదోడుగా మెలగాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. గీర్వాణీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు దండే గంగ శేఖర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అలాగే చదువుకున్న పాఠశాలను మరియు పుట్టిన ఊరిని మనసులో ఉంచుకుని ,వాటి అభివృద్ధికి సహకరించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళి, రమణ నాయక్,సందీప్, శివయ్య,గోవర్ధన్ రెడ్డి,రహీం, రమణయ్య, వెంకటరమణారెడ్డి,షఫీ,ముషీర్ అహ్మద్, సుదర్శన్ గోపాల్ , జ్యోతి, వరలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎంఎస్ ఆర్థిక మోసాలపై అవగాహనతో నిలువరింపు

విశాలాంధ్ర - జెఎన్టియు ఏ : ఎస్ఎంఎస్ ఆర్థిక మోసాలు ఖజానాని ఖాళీ చేస్తూ ఉన్నాయని .. అవగాహనతో నిలువరించవచ్చునని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) చీఫ్ మేనేజర్ హిమాన్షు సైని పేర్కొన్నారు. గురువారం జేఎన్టీయూ ఎంబీఏ విభాగంలో ఎస్ఎమ్ఎస్‌లో ఆర్థిక మోసాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ యుగంలో, ఆర్థిక మోసాలు భయానకంగా పెరుగుతున్నాయి. ఫిషింగ్, ఫేక్ యూపీఐ లింకులు, ఎటిఎమ్ కార్డ్

స్కిమ్మింగ్ వంటి మోసాలు ప్రజల ఆర్థిక భద్రతకు పెద్ద సవాలుగా మారాయి. హిమాన్షు సైని గారు డిజిటల్ లావాదేవీల భద్రత, ఫేక్ లింకులు, మరియు మోసాలను గుర్తించడంపై ప్రాముఖ్యతను వివరించారు. ఆర్థిక మోసాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, బ్యాంకులు ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతికతల గురించి వివరించారు. విద్యార్థుల కోసం డిజిటల్ పేమెంట్స్, ఫ్రాడ్ డిటెక్షన్, కస్టమర్ డేటా అనాలిసిస్, మరియు ఫిన్‌టెక్ రంగాలలో చేపట్టగల ప్రాజెక్టుల గురించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ప్రొఫెసర్ చంద్రమోహన్ రెడ్డి , డాక్టర్ పి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్వీఐటీ న్యాక్ గుర్తింపు దక్కడం గర్వకారణం

విశాలాంధ్ర - రాప్తాడు : హంపాపురం సమీపంలోని శ్రీవెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలకు న్యాక్ గుర్తింపు దక్కడం గర్వకారణమని కళాశాల కరస్పాండెంట్ వీ.బీ.ఆర్.శర్మ, చైర్మన్ బీ.వీ.కృ ష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రరెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ 2009నుండి ప్రారంభమైన తమ కళాశాలలో సీఎస్ఈ, ఏఐఎంఎల్, ఈఈఈ, సివిల్, మెకానికల్ బ్రాంచుల్లో మొత్తం 1400 మంది విద్యార్థులు అభ్యసిస్తుండగా 100మంది అధ్యాపకులతో నాణ్యమైన విద్యాబోధన చేయిస్తు న్నామన్నారు. విశాలమైన గదులు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబులు, ఆటస్థలం అందుబాటులో ఉన్నాయన్నారు. న్యాక్ (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) తమ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న బోధన, పరిశోధన, విస్తరణ అంశాల్లో అత్యుత్తమ ప్రమాణాలను అంచనా వేసి న్యాక్ గుర్తింపు ఇచ్చిందన్నారు. దీని ద్వారా యూజీసీ (యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్) ద్వారా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. విద్యా ప్రమాణాలను మరింత అభివృద్ధి చేసుకోవడం వల్ల ప్రముఖ కంపెనీలు మా కళాశాలకు వచ్చి ప్రతిభ ఉన్న వారిని ఉద్యోగాలకు ఎంపిక చేసుకుంటాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎండీ వెన్నపూస రమాకాంత్ రెడ్డి, ఏఓ వి.వి.శివారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు అన్నదానం

విశాలాంధ్ర-తలుపుల: మదర్ థెరిస్సా స్ఫూర్తితో ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో తలుపుల మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వారు మాట్లాడుతూ స్నేహితులతో కలిసి స్థానిక కుమ్మర పేటలో ఉన్న మన్సూర్ సాఫ్ట్వేర్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహింస్తున్నామన్నారు.మా ఫ్రెండ్స్ అందరం కలిసి ప్రతినెల తొమ్మిదో తేదీన గర్భిణీ స్త్రీలకు హాస్పటల్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక తహసీల్దార్ రెడ్డి శేఖర్, ఎం పీ డీ వో రామనాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ యువత ఇలాంటి ఆలోచన రావడం చాలా ఆనందకరంగా ఉందని తెలిపారు. వీళ్ళని ఆదర్శంగా తీసుకొని యువత సేవా కార్యక్రమాలు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతి పత్రం

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్పీ ఎస్ నాయకులు తాహసిల్దార్ రెడ్డి శేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఎస్సీ వర్గీకరణ కమిషన్ ముందు సదరు కులాల యొక్క ప్రజాభిప్రాయాలు పరిస్థితులు సామాజిక ఆర్థిక స్థితి గురించి వివరాలు సేకరించడం అని మేం భావిస్తున్నాం ఎంఆర్పిఎస్ వ్యవస్థ అధ్యక్షులు మాన్యం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కులాల ఆధారంగా సముచిత సర్వే జరిపి సరైన నివేదికను తయారు చేయాలని మేము ఈ వినతిపత్రంలో కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్పీ ఎస్ నాయకులు మండల అధ్యక్షులు రాజశేఖర్, పకీరప్ప, ఓబులపతి, శ్రీనివాసులు, తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పై అవగాహన అవసరం

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: గర్భవతులకు ఆరోగ్యం పై అవగాహన ఎంతగానో అవసరమని బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి స్వాతి లక్ష్మి అన్నారు. గురువారం స్థానిక ఆసుపత్రిలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ పీ.ఎం.ఎస్.మ్.ఎ కార్యక్రమంలో భాగంగా హైరిస్కు గర్భవతులకు ప్రత్యేక వైద్య పరీక్షలో నిర్వహించారు. అవసరమైన వారికి హిమోగ్లోబిన్ టెస్ట్, బిపి, ఓ జి టి టి పరీక్షలు చేశారు. అలాగే గర్భవతులకు డయాబెటిస్, బీపీ ఉన్నవారికి మందులను అందజేశారు. రక్తహీనత ఉన్న హైరిస్కు గర్భవతులకు ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్లను ఎక్కించారు. ఈ కార్యక్రమంలో 93 మంది గర్భవతులు పాల్గన్నారు. పాల్గొన్న గర్భవతులకు సిద్ధారంపురం చెందిన పసుపుల బ్రదర్స్ కుటుంబ సభ్యులు ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో, సిహెచ్ఓ మోహన్ రావు, పి హెచ్ ఎన్ చెన్నమ్మ, నాగలక్ష్మమ్మ,హెల్త్ ఎడ్యుకేటర్ ఫాతిమా, సూపర్వైజర్ సత్యనారాయణ శాస్త్రి, ఫార్మసిస్ట్ మహబూబ్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీలుగా పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-రాప్తాడు: గతంలో రాష్ట్రమంతా ఎస్టీలుగా ఉన్న వాల్మీకులను నాటి పాలకులు స్వార్థంతో ఏజెన్సీ ప్రాంతాల్లోని వారిని ఎస్టీలుగానూ, మైదాన ప్రాంతాల్లోని వారిని బీసీ-ఏ గా విభజించారని, తిరిగి తమను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాస్లకోసే కేశవ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాప్తాడు ధను, పుల్లలరేవు తలారి అక్కులప్ప, ముక్తాపురం ప్రసాద్‌లు రాప్తాడు తహశీల్దార్ పి.విజయకుమారిని కోరారు. ఈమేరకు గురువారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

గర్భవతులు బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి: గర్భని, బాలింతలకు 27వ వార్డు కౌన్సిలర్ రేష్మ ప్రవీణ్ పౌష్టికాహారం పంపిణీ చేశారు. గురువారం 27వ వార్డులోని అంగన్వాడి కేంద్రాన్ని కౌన్సిలర్ రేష్మ ప్రవీణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునిసిపల్ చైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి, అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నార అని అడిగి తెలుసుకున్నామన్నారు. పౌష్టికాహార పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆదేశించారు. అనంతరం గర్భవతులకు, బాలింతలకు పోషకాహార పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, ఆయా గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

యువతీ యువకులు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర - హిందూపురం : యువతి యువకులు క్రీడల్లో రాణించాలని సప్తగిరి విద్యాసంస్థలు ఏఓ. గంగిరెడ్డి తెలిపారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర, ఆదర్శ

యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సప్తగిరి డిగ్రీ కళాశాల నందు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సప్తగిరి కళాశాల ఏఓ. గంగిరెడ్డి, ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, ఆదర్శ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యువత క్రీడాలలో రాణించాలని కోరారు. క్రీడల ద్వారానే మానసిక, శారీరక ఆరోగ్యం చేకూరుతుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించడం కోసం ఇటువంటి క్రీడల పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమన్నారు. కనుక క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో చక్కగా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా యువతకు వాలి బాల్, త్రోబాల్ రాన్నింగి వంటి క్రీడలను నిర్వహించారు. ఈ పోటీలలో వాలీబాల్ నందు నిఖిల్ టీం గెలుపొందగా, వెంకీ టీం రెండో స్థానంలో నిలిచింది, గెలుపొందిన యువతకు ట్రోఫీలు, మెడల్స్ కేంద్ర ప్రభుత్వం జారీ చేయబడిన ప్రశంసాపత్రాలను అతిథులు అందజేశారు. ఈళకార్యక్రమంలో యువజన జాగృతి సొసైటీ వ్యవస్థాపకులు వెంకటేష్, నెహ్రూ యువ కేంద్ర కార్యాలయ సిబ్బంది సాయినాథ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అనిల్ తో పాటు పలువురు యువతీయువకులు పాల్గొన్నారు.